

శతకాలు

భక్తి,జ్ఞాన,నీతి

నాప్రభూ-యాదగిరి నృసింహ స్వామి శతకం






సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050005621

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

[illegible]

నా ప్రభో!

(శ్రీ యాదగిరి లక్ష్మీ నృసింహ శతకము)



రచయిత:

[illegible]టి నృసింహ శర్మ.

రిటైర్డ్ ఆంధ్రోపాధ్యాయుడు,

హన్మకొండ

ఓం.

శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహ శతకము

శా॥ శ్రీమత్స్వాంబున కాస్పదంబు, భరతో
ర్వీపార్థివ వ్యోరకో
ద్దామం. బా చదలేటి పుట్టువునకున్
స్థానం, బహూల్యాశుచి
పార్మాణ్యంబునకుద్ది, శ్రీబలిశిరో
భాగాగ్ని సంస్థాపితం
బాముక్తిప్రదమైన నీపదము ని
త్యం బెంతు శ్రీమత్ప్రభూ!

ఉ॥ శ్రీరమణీ మనః కమల
సీమ మనోహరలీల నిల్వ, సం
సారమహాబ్ధి సంతరణ
సాధనకై పద పద్మయుగ్మ మిం
పారగగొల్వ భక్తజను,
లార్తులు మేఘగభీరరావము
ప్పారగం బిల్వ, యాదగిరి
యందు వసించితివీవు మత్ప్రభూ!

ఉ॥ శ్రీయుతమై, ముముక్షుతతి
సేవితమై, మునిలోకమోద సం
దాయకమై యపూర్వజన
దారుణదుఃఖ రుజాపహారమై,
పాయనిభక్తిఁ గొల్చు బుధ
వర్గము పాలిటి కల్పవృక్షమై,
ఆయతకీర్తి యాదగిరి
యందెను నీయునికిన్ జగత్ప్రభూ! 3

శా॥ స్వామీ! నీ వొనగూర్చు మేలుల పరిశం
సంగూర్చి పద్యాళి న
త్యామోదంబున నల్లఁబూనితిని భా
షార్థంబు సాధించి ఛం
దోమాహాత్మ్యము తద్రసంబు చెవి విం
దుంగూర్చునట్లొప్పగా
సామాన్యుల్ స్తుతిగీతిగాఁ దలఁప వి
స్తార పరిథిన్ మత్ప్రభూ! ४

మ॥ ప్రతి పద్యంబు రసోదయంబుగ రచిం
పంగల్గు వాక్శక్తి; హృ
ద్గత భావంబుల పరిస్ఫుటంబుగ వెలుం
గంజేయు సారోక్తి; సా

ర్థత నొప్పారు భవద్విలాస పరిపూ
ర్ణంబైన యర్థోక్తి; స
మ్మత రీతిన్గొనియాడు భక్తినిడుమా
మానాథ! శ్రీమత్ప్రభూ! ౫

ఉ॥ నీమముతోడ నీస్మరణ
నిశ్చలభక్తినొనర్చుచుంటి ను
ద్దామ! యశోవిశాల! భవ
తారకనామ! సురేంద్రవందితా!
బాముల బాపి సంసరణ
వారిధినుండి తరింపఁజేసి నా
కామిత సిద్ధిఁజేసి కృప
గావుము యాదగిరీంద్ర మత్ప్రభూ! ౬

శా॥ సౌభాగ్యం బొనగూర్చి, రాజితబృహ
త్సౌఖ్యాంబుధిందేల్చి, వి
ద్యాభూతి ప్రతిభాప్రవీణతల సం
ధానంబుగావించి స్వా
స్థ్యాభివ్యాప్తి నొనర్చి, భోగముల ని
త్యంబోలలాడింపుమా!
లక్ష్మీభామా హృదయేశ! యాదగిరి వా
సా! శ్రీ నృసింహప్రభూ! ౭

శా॥ నీదాసుండను, నీకు భక్తజనుఁడ
నిన్నాదాతురుండఁ భవ
త్పాదాబ్జామృతపానమత్తుఁడనునై
త్వన్నామగానంబు నిం
పాదఁ సల్పగ పూర్ణశక్తి నిడు మ
వ్యాజానుకంపామతిఁ
యాదాద్రీశ్వర ! భక్తపోషక ! నృసిం
హా ! శ్రీశ ! శ్రీమత్ప్రభూ ! ౮

మ॥ హృదయావేదన వహ్నినార్చి, బహు సా
హిత్య క్రియారూప సం
పదలస్గూరిచి, ధర్మ; మర్థమును; కా
మంబుం బ్రసాదించి; యా
పిదపన్మోక్ష మొసంగ వేడెదను సం
ప్రీతిఁ జగన్నాయకా !
సదయాత్మా ! మునిముఖ్యవందిత పదా
బ్జా ! శ్రీనృసింహ ప్రభూ ! ౯

మ॥ కరుణాసింధుఁడు, చిత్స్వరూపుఁడు, నిరా
కారుండు, లోకంబులం
బొరియింపఁ భరియింపగా, నడుప నే
ర్పుం జూపువాఁడంచు, బం

ధర కౌతూహల యుక్తచిత్తమున దో
డ్తో నిన్ను నశ్రాంతముం
బరమామ్నాయములెల్ల గొల్చుగద దే
వా! శ్రీనృసింహ ప్రభూ! ౧౦

మ॥ అసహాయుండను, నన్యచింతనము లే
దాత్మన్విలోకింప వి
శ్వసనీయంబగు నీదు వాక్సరణి నే
బాటించితింగాన; నం
తసముం గూర్చుము క్షేమమారసి నితాం
తంబోముమా నన్ను రా
క్షస సంహారక! దీనపోషక! రమే
శా! శ్రీ నృసింహ ప్రభూ! ౧౧

చ॥ మనమెపుడొందు వేదనలు,
మానవుకోర్కులు, వానిదీర్చు సా
ధనములులేవు, నీ చరణ
దాస్యము దప్ప మఱొండుగాన స్వ
ర్ధునికి సదాశ్రియంబయిన
తోరపు నీ పదమంటి కొల్తు నే
ననఘునిగా మదాపదలు
నంతమునంద నృసింహ! మత్ప్రభూ! ౧౨

మ॥ పరిపూర్ణంబగు నీ కృపారసము నా
పైఁ జిల్కునా నాఁడు నే
నరయంజాలక బుద్ధి జాడ్యజనిత
వ్యగ్రత్వ యుక్తుండనై
చిరకాలంబు మనంగనేర్తునెటు లి
స్సీ! యంచు లోకంపు పెం
జరువున్మోసి కృశించుచుంటిని క్షమ
స్వ. శ్రీ నృసింహ ప్రభూ! ౧౩

ఉ॥ లౌకికమైన బంధనము
లం దెగఁద్రెంపగఁ బూనఁద్రెళ్ళి వీ
పోకడలోన ముళ్ళు పడు
పోగులు; విప్పగరాని రీతిగా
కాకవి పద్యపంక్తివలె
కావున బంధవిముక్తిఁజేసి స్వ
ర్లోక సుఖంబుగూర్పు మది
లో నిను నెంతు నృసింహ మత్ప్రభూ! ౧౪

చ॥ 'కుడిచెడువాని దుర్విధిని
గుమ్మడి చేదగు' నంచువిజ్ఞు లా
డెడు నుడి సత్యమాయగ
నెన్నిశుభంబులు గూడుచున్న వం

దడుగడుగందున న్నిడుము
లడ్డుగ తార్కొను, వానిమార్కొనం
దడఁబడుచుంటి నాకిడుము
దైర్యము యాదగిరీంద్ర మత్ప్రభూ! ౧౫

ఉ॥ ఒంటిగరావు కష్టములు
నూఱసనీయవు మీఁద మిక్కిలిౘా
జంటగఁ బెక్కుగూడి యొక
సారి గహాఁగల గొట్టునంత మి
త్రింటి తలంపుగల్గి భయ
మేర్పడి దావక చచ్చి మానవుం
డఁటును నీ పదాబ్జముపు
డాపదలారు నృసింహా! మత్ప్రభూ! ౧౬

శా॥ నాదైవంబవు, నాగురుండవు, జగ
న్నాథుండ వీవంచు నీ
పాదాబ్జామృతపానచిత్తమున నే
బ్రార్థింతు, నాదోషముల్
బోదోలం గరుణాప్రసాదమిడి న
న్బోషింప రక్షింప ప్ర
హ్లాదాది ప్రముఖాళి పోషక విభూ!
లక్ష్మీ నృసింహా ప్రభూ! ౧౭

చ॥ అనుపమ భాగ్యలక్షణ స
మన్వితుగా నొనరింప నాదు నె
మ్మనమున గోరుచుంటివి; ర
మాహృదయేశ! ద్విపూపభాసి నం
హానన నతోత్కరావన! ద
యాకరమూర్తి! కృపాంతరంగ! పా
వనకుతనామ! యాదగిరి
వాస! పరేశ! నృసింహ మత్ప్రభూ! ౧౮

ఉ॥ నచ్చును నొక్కఁడొక్కనికి
నచ్చఁడతండు మఱొండు వ్యక్తికిన్
నచ్చుట నచ్చకుండుట మ
నస్సును బట్టియె యుండుగాన నం
దచ్చెరు వేమి నామనువు
నట్టిద లోకము మెచ్చునట్లు గా
మచ్చరితంబు దిద్దుము ర
మాహృదయేశ! నృసింహ మత్ప్రభూ! ౧౯

చ॥ మనసునబుట్టు నెన్నొ యను
మానము లెన్నొ తలంపు లెన్నొ క
ల్పనలు క్షణక్షణంబున వి
పక్వత నందకమున్నె గ్రమగ్గు వా

ర్ధిని జనియించు బుద్బుద వి
భిన్నటుగా నమదీప్సితార్థ సి
ద్ధిని బడయన్వరంబిడుము
దీనుఁడ యాదగిరీంద్ర మత్ప్రభూ! ౨౦

ఉ॥ కంటక బంధురంబగు జ
గంబున విఘ్నలు ముల్లుపోటు త
మ్మంటనిరీతిగా నడతు
రజ్ఞులు తామడుగడ్గునందు పె
క్కుంటినిదాకి నెమ్మదిని
కీడు భరింపగలేక నీ పదం
బంటతరింపఁ జేతువట
యట్టులె నన్నడదేర్చు మత్ప్రభూ! ౨౧

ఉ॥ ప్రాణులు వేలు వేలయిన
ప్రాణ మొకండె యటంచుఁజూపగా
స్థాణువులందు, జంగమము
స్థావరమందు, జలంబులందు, ని
ద్రాణుల మేలుకొల్ప నవ
తారములెత్తితి వీ వటంచు పౌ
రాణిక సత్కథల్దెలుపు
రాజిత యాదగిరీంద్ర మత్ప్రభూ! ౨౨

శా॥ స్వాంతంబందున నీ పదాబ్జయుగ మ
శ్రాంతంబు చింతింతు న
త్యంతాసక్తిని విస్మృతింగనక తా
దాత్మ్యంబుఁ బొందన్ భయా
క్రాంతున్, భక్తుని, దీను, నార్తుని, నను న్
రక్షింపుమో దేవ! శ్రీ
కాంతావల్లభ! సత్కృపాహృదయ సం
కాశా! నృసింహ ప్రభూ! ౨౩

ఉ॥ రాక్షసవైరి నీవలి పు
రాణములం గలదైనచో హిర
ణ్యాక్ష సహోదరాత్మజుని
నారయ దుష్టుల దున్చి శిష్టులన్
రక్షణ సేయుటేగద ప
రాత్పర! నీదగు ధ్యేయమౌ, జగ
ద్రక్షక! పాహిమాం వరద!
దైష్టిక పోష! నృసింహ మత్ప్రభూ! ౨౪

ఉ॥ నీకృప గల్గియుంట నళి
నీదళలోచన! భావిజీవితం
బాకృతి నొందుదాల్చి హృద
యార్తినిబాపె; తలంప మిన్నలౌ

నీకృతులెన్న శక్యమె! పు
 నీతునిగా నొనరించియింక నా
ప్రాక్కృత కర్మబంధముల
 బాపుము యాదగిరీంద్ర మత్ప్రభూ! ౨౫

ఉ॥ అంచితభక్తి నీ పదము
 లంటితి, ప్రాక్తన కర్మబద్ధ దు
ష్పంచిత పాప నాశనము
 సల్పి, యభాగ్యుని భాగ్యవంతు గా
వించి మనః ప్రవృత్తులను
 భేదిల జేసి, ముదంబుగూర్చి, య
త్యంచితరీతి బ్రోవుము ద
 యాంబుధి! యాదగిరీంద్ర మత్ప్రభూ! ౨౬

ఉ॥ పుట్టిన పిల్లలిద్దఱను
 పోషణ సేయుటభారమయ్యె ని
ప్పట్టున మాకునొంటరి ని
 వాసము లేర్పడె, యున్కిపట్టు నం
బొట్టకు లేమి యయ్యె మము
 ముంతువొ తేల్తువొ సాటివారికిం
గుట్టును వెల్లడించి వెత
 కుం గురిసేతొ నృసింహ మత్ప్రభూ! ౨౭

మ॥ జరుగంబోయెడు జీవితంబునకునై
సంక్షోభముంజెంది బా
ఱరపాలింటను వైరిగానిలిచి, నా
లోనం, దురూహాపరం
పరలంబెంచితి, వాని బోనడచ భ
వ్యంబైన యుద్యోగ మి
త్తటి నా భార్యకుఁ గూర్చినావు కృప దై
త్యధ్వంస శ్రీ మత్ప్రభూ! ౨౦

ఉ॥ చిత్తమునందు సంస్మరణ
సేయు తలంపు, కరద్వయంబునం
బత్తిని పాదపూజ సలు
పంగలశక్తియు, దర్శనార్థమై
సత్తుప కన్నుదోయికిని,
సత్ప్రథ వర్తన మాత్మకిచ్చి, నీ
సత్త్వము చాటవేడెద ల
సద్గుణధామ! నృసింహ మత్ప్రభూ! ౨౯

చ॥ అవిరళ వాంఛితార్థముల
నారసి సిద్ధినొసంగుచుంట, న
వ్యవధిని భక్తకోటి భవ
దాశ్రిత యాదధరాధరంబుపై

భువియ ప్రసూతియైనటుల
పొందుగఁ జేరి భజించుచున్ పురా
భవ కృతదోషము క్షమయి
వర్తిలుచుండు నృసింహ మత్ప్రభూ! ౩౦

మ॥ తొలిజన్మంబుననేమి చేసితినొ త
ద్దోషంబుఁబోనాడ నీ
మలిజన్మంబున నేమి చేయవలెనో
మాయావులైనట్టి లో
కులతోనిండిన లోకమందు సుకృతాం
కూరంబులేరీతిగా
లలితోరుప్రభనొందునో తెలుపుమా!
లక్ష్మీనృసింహా ప్రభూ! ౩౧

మ॥ పదునై దేడుల ప్రాయమందుననె ల
భ్యంబయ్యె నుద్యోగ మా
పిదపన్గల్గిన యాపదాళివలనం
బెంబేదనై యిప్డు నీ
పదపంకేరుహమే శరణ్యమని సం
భావించి సంపూర్ణ సం
పదలన్మక్కువతోడ గూర్చి మనుపం
బ్రార్థింతు శ్రీ మత్ప్రభూ! ౩౨

చ॥ కులమతభేద మొండొకటి
గూర్చిరి పెద్దలు, తద్రహస్యముం
దెలియగలేను, వైరముల
తీరు గణింపగ మానవత్వమే
యిలపయి మృగ్యమైనటుల
నెంచెదఁగాన విభేదరూపముం
దలపక శైవవైష్ణవ ప
థంబున గొల్తు నృసింహ మత్ప్రభూ! 33

శా॥ ఇందెందుంగలఁడందులేడు మఱి యిం
కెందెందు నున్నాడొ గో
విందుం డందువు దానవేశ! జగమే
విష్ణుస్వరూపంబు నీ
సందేహంబులు మానుమంచు పలుకన్
స్తంభంబునంబుట్టి యా
నందాబ్ధి న్నిజభక్తుఁ దేల్చితివి వి
న్నాణంబుగా మత్ప్రభూ! 34

చ॥ కవివరగాయకోత్తములు
కంఠములెంతెకలించి మించి సం
స్తవమొనరింప బూనిరి, స
దా మహదాశయ హృష్టచిత్తులై

ప్రవిమలగాఢ భక్తిమెయి
వాంఛితసస్యము లుల్లసిల్లగా
భవదచలాలయ ప్రభలు
ప్రాక దిగంతములందు మత్ప్రభూ! ౩౫

ఉ॥ జారిన యాత్మగౌరవము
చక్కనదిద్ది, స్వకీయనూత్న సం
సారమహాబ్ధి సంతరణ
సాధనమొందొనగూర్చి, చిత్త సం
స్కారమొనర్చి. నీ భజన
సల్ప హృషీకముశక్తి నిల్పి, పే
సారక సాకుమయ్య నను
సన్నుత యాదగిరీంద్ర మత్ప్రభూ! ౩౬

శా॥ దారిద్ర్యంబును నార్చి, చిత్తమునకుఃా
ధైర్యంబుచేకూర్చి, ని
స్సారంబైన మదీయ జీవన తరు
చ్ఛాయాశ్రిత శ్రేణి కిం
పారన్మోదముపేర్చి, మానసము వి
స్ఫారంగ నూరార్చి, లో
కారాధ్యా! ననుబ్రోవు మెల్లపుడు యా
దాద్రీశ! శ్రీ మత్ప్రభూ! ౩౭

మ॥ అనిమిత్తంబుగ మద్గృహంబునకు రా
డాసక్తితో నెవ్వడున్
అనిమిత్తంబుగ భక్తుఁడెవ్వఁడును నీ
యాదాద్రికిన్ రాడు పా
వననామా! జనులెల్ల స్వార్థపరులై
వర్తిల్లు చున్నార లం
దున నేనొక్కఁడ ప్రోపుమా కరుణ నన్
దోషఘ్న శ్రీ మత్ప్రభూ! ౩౮

ఉ॥ తిమ్మని బ్రహ్మగా, మిగుల
దేబెను దిట్టగ, రైతు రాజుగాఁ,
ద్రిమ్మరి కార్యశూరునిగ,
రేవని పావను, నజ్ఞు విజ్ఞు, ద
ద్దమ్మను శూరు, లోభిని ను
దారు, కుచేలు కుబేరుఁ, జేతు వీ
వమ్మకచెల్ల! నన్నునుపు
మట్టుల యాదగిరీంద్ర మత్ప్రభూ! ౩౯

చ॥ పరిపరి రీతులన్మనసు
పర్వెడు, నిశ్చలభక్తితోడ నీ
చరణములంటి, యర్చనను
సల్పగ, వందనమాచరించ, దా

స్వరతిని దేల, సఖ్యమున
నాత్మనివేదనముం బొనర్చ నీ
దరిసెనమిచ్చి యేలుము. వి
తాంతము యాదగిరీంద్ర మత్ప్రభూ! ౪౦

మ॥ అరిషడ్వర్గ కృతప్రలంభన ధరా
యాసాత్త చిత్తంబు, పె
న్గొలుతంబొంది, కలంగి, నెవ్వ: గమిడీ
కోడస్సి, గొల్లెత్తి, తా
మొలపెట్టెన్మను బుట్టు చేతగమియ
న్మన్నీటిలో మున్గి శ్రీ
నర పంచానన! యొడ్డు జేర్చి కృప న
న్గాపాడుమా మత్ప్రభూ! ౪౧

మ॥ అనుకూల ప్రతికూల మార్గముల న
న్యాపత్తులం భాగులై
యనువర్తింతురి పరోపకారి, పరకా
ర్యధ్వంసు లధ్వంబు లిం
దునవేరైనను కార్యమొందగుట సం
స్తుత్యర్హులే, పీరు, కా
వున బోషింపుము వారితోడ నను సం
పూర్ణ ప్రతిభన్మత్ప్రభూ! ౪౨

ఉ॥ నవ్వీన, కవ్వీనం, బగతు
నమ్మీన, హృచ్ఛలనంబు నిల్పినన్,
ద్రెవ్వీన, క్రొవ్వీన, న్మెఱపు
దివ్వెల తీవెలనంటుకొన్న, కా
ర్చిర్విన, ఋవ్వనంటిన, మ
దంబున కొఱులుబోల్తగొట్టినన్
ఎవ్విధినైన తప్పదు మ
ఱెందుకు చావుభయంబు మత్ప్రభూ! ౪౩

ఉ॥ పిల్లల కాయువున్మఱియు
పెంపెసలారెడు స్వాస్థ్యమిచ్చి, మా
యుల్లము సంతసించగను
నూఱటనంది, విధి పరిపాలనన్
జల్లగఁజేయు భాగ్యము నొ
సఁగుము నిత్యవిచారదూరమై
యల్లన నీ పదాబ్జముల
నంటుదు యాదగిరీంద్ర మత్ప్రభూ! ౪౪

ఉ॥ చెప్పులవర్షముం గురియఁ
జేసిరి శాసనమందిరంబునం
జొప్పడ వంగరాష్ట్రమున
చోద్యముగా సచివాగ్రగణ్యు లిం

కొప్పును రామరాజ్యము; మ
హోన్నతి పాదుకలేలుచుండ మా
కెప్పుడు; నాయకాగ్రిణుల
యీవికతంబు నృసింహ మత్ప్రభూ! ౪౫

శా॥ లంకామంత్రిని కూర్చిరెవ్వరో రివా
ల్వర్తేల్చి మమ్మారు శే
షాంకుంజేసెనటన్న వార్త భయదం
బై భారతంబందు న
ల్వంకల్ప్రాకెను రామరాజ్యమిక సం
ప్రాప్తించునా యంచెదన్
శంకాతంకము గల్గె సాధుజన ర
క్షాదీక్ష! శ్రీ మత్ప్రభూ! ౪౬

మ॥ వ్యవహారంబున ఛద్మవేషకుల దు
ర్వ్యాపారముంజేసి నే
నవమానంబును నొందుచుండుటయె గా
దర్థంబుఁ బోనాడి మా
నవసంఘంబున మన్కి నాయెడల పు
న్నామంబుగాఁ దోచె గౌ
రవమర్యాదలు లేమి; కావగ నినుం
బ్రార్థింతు శ్రీ మత్ప్రభూ! ౪౭

ఉ॥ శాంతినిగూర్చి నా మనసు
చక్కనదిద్దుము. నేను గొప్ప వే
దాంతినిగాను. లౌకికుఁడ
దారసుతాదులయందు ప్రేమ మ
త్యంతము. దూరవాసము ప్రి
యాసముగాన దయాతరంగిత
స్వాంతము బూని సాకుమవి
సాగిలి మ్రొక్కెద నిచ్చలుప్రభూ! ౪౮

ఉ॥ ఆర్థిక చింతనంబు హృద
యంబును డిందు నొనర్పబూన స
ర్వార్థములిచ్చి. భక్తుని గృ
హంబున నిల్పి కిరాయదారునిన్
సార్థుని జేసినాడవు ద
యాంబుధి! నీ స్మరణైక చిత్తమ
భ్యర్థనజేతు దాని విడి
పాలనజేయు నృసింహ మత్ప్రభూ! ౪౯

శా॥ ఎన్నో కోర్కెలు, నెన్నో కాంక్షలు, మఱిం
కెన్నో మనోభీష్టముల్
ఎన్నో వాంఛలు, నెన్నో యీప్సితము లిం
కెన్నో మహాకాంక్షలున్

ఎన్నో నిత్తువు భక్తకోటికి వరం
బీయంగ లోటుండునే
నన్నీ సంసృతి కంధి తేల్చు మదియే
నాకాంక్ష శ్రీ మత్ప్రభూ ! ౫౦

మ॥ నరసింహుండవు నీవు దేవుఁడవు నా
నారూపముల్దాల్తు వీ
వరయన్భక్తులగాచి ముక్తినిడగా
యాదాఖ్యచే నొప్పు శ్రీ
గిరివాసంబు నొనర్చినావనుచు నే
కేల్మోడ్చి చాటించెదన్
నరసింహుండను నేను భక్తుఁడను న
న్గాపాడుమా మత్ప్రభూ ! ౫౧

ఉ॥ నిశ్చలభక్తి నిన్గొలువ
నేను గడంగిన చిత్తమెందుకో
పశ్చిమమార్గమున్గనగఁ
బాల్పడు నిందిరియబద్ధమౌటచే
దుశ్చరితంబు మానదు బు
ధుల్వచియింతురు బుద్ధికెప్పుడున్
వృశ్చికచాలనంబనుచు
వేడెద దిద్ద నృసింహ మత్ప్రభూ ! ౫౨

చ॥ స్థిరమగు బుద్ధిగల్గుటకుఁ
జేయుదు పూజలనెన్ని యేని నా
తరమగునన్ని; చిత్తమను
తత్తడి గంతులకాగనేర కే
మరతునొ నిన్నటంచు నను
మానము గల్గెడు గాన నీవు చె
చ్చెర కృపగావవే వరద!
శ్రీయుత! యాదగిరీంద్ర మత్ప్రభూ! ౫౩

చ॥ జలనిధి సొచ్చి సోమకుని
చంపి విరించికి నిచ్చినావు ప్రా
బలుకులు మత్స్యరూపమున;
వారిధి త్రచ్చగ దేవదానవుల్
వెలసితి కూర్మరూపమున
వెన్నునదాల్చితి మందరాద్రి; భూ
లలనను ఘోణిరూపమున
లాలనజేసితి వీవు మత్ప్రభూ! ౫౪

చ॥ బలిమికి తాళలేని నిజ
భక్తుని గావగ కంబమందునన్
పొలిచి వెసన్ హిరణ్యకశిపున్,
పొరిగొంటి నృసింహమూర్తివై

బలిని పదత్రియంబడిగి
పాదము నొక్కటి నెత్తి మోపి వి
హ్వలునిగ సల్పి త్రొక్కితివి
వామన రూపముదాల్చి మత్ప్రభూ! ౨౫

చ॥ ఇల నరపాలుర న్దునిమి
తీర్వదిపై నొకసారి గండ్రగొ
డ్డలి భుజమందు బూని, విక
టంబుగ భూసురులెల్ల మెచ్చ. మై
థిలిని వివాహమాడి వన
తీరములం దిరుగాడి రావణా
దుల దునుమాడి కూర్చితివి
తోషము మాకు నృసింహ మత్ప్రభూ! ౨౬

చ॥ వెలసితి ధర్మమున్నిలుప
వెన్నుఁడవై చెఱసాలలోన. మా
తులుని వధించి పార్థునకు
తోడుగనిల్చి రణంబునందు క
ర్మల నొనరించుటం గలుఁగు
మర్మము తెల్పి యనేక రాక్షసా
వళి బరిమార్చినావు యదు
వంశ వరేణ్య! నృసింహ మత్ప్రభూ! ౨౭

చ॥ ఇలపయి శాంతి సత్యము, ల
హింస తరించెడు గాదె జీవితం
బులనని బుద్ధరూపమున
బోధన సల్పితి వింక కల్కివై
కలియుగమందు పుట్టువును
గాంచెద వంచుఁ బురాణ సత్కథల్
తెలిపెడు నీ మహాత్వము, ను
తింపగలేను నృసింహ మత్ప్రభూ! ౨౮

శా॥ ఏ రూపంబున నిన్ను గొల్తు మదిలో
నే రూపు ధ్యానింతు ని
న్నే రూపంబున గాంతు నీ యణువు రూ
పేదో మహా రూపమే
దో రాజీవదళాయతాక్ష! కడు ము
గ్ధుండన్ భవత్పాద ప
ద్మోరుస్వాదురసామృతంబు నిడు న
న్నోమన్ నృసింహ ప్రభూ! ౨౯

ఉ॥ కాయము సల్పుమా కులిశ
కాయముగాగ, సుఖప్రదంబు దీ
ర్ఘాయు వొసంగుమా విజ సు
తాదుల కాత్మకు స్వీయపత్నికిన్

శ్రీయును, ధీయు, గౌరవము,
చెల్వమురాగము సత్యవృత్తియుం
బాయని త్వత్పదాంబురుహ
భక్తియు, నిమ్ము నృసింహ మత్ప్రభూ! ౨౦

మ॥ సమతాభావము, సత్యశీలము, సమ
స్త ప్రజ్ఞల న్నేర్పు, స
క్రమవాల్లభ్యము, సామరస్యము, సదా
కారుణ్య భావంబు, హృ
ద్యమునౌ త్వత్పదపద్మపూజనమునం
దాసక్తి నాకిమ్ము శ్రీ
రమణీ చిత్తవిలాస విభ్రమ శరీ
రా! నారసింహ ప్రభూ! ౨౧

ఉ॥ పత్రమొ, పుష్పమో, ఫలమొ
భక్తిసమర్పణ సేయువారి తా
పత్రయ దాహమార్చి యురి
బాపెదవంట నిజంబొ కాదొ యే
మాత్ర మెఱుంగ నాకదనొ
మానవ మొక్కటి తప్ప నీకిదం
బాత్రమునైన వస్తువౌనొ
భ:కుసుమంబు నృసింహ మత్ప్రభూ! ౨౨

ఉ॥ దారుణి వామపార్శ్వమున
దక్షిణ పార్శ్వమునందు లక్ష్మి యిం
పారగఁ జేరి కొల్వగ నొ
య్యారముగా కడగంటి చూపుతో
నారసి కల్వమైత్రి కమ
లాప్తతఁ దెల్పు భవద్విలాసముల్
సారెకు సారెకున్మదిని
సంస్మరణం బొనరింతు మత్ప్రభూ! ౬౩

ఉ॥ ఆపద సంభవించెను మ
దాత్మజ ప్రాణము వాయునట్లు నీ
కాపుదనంబునం దిరిగి
కన్నుల గాంచెదు భాగ్యమబ్బె నే
లోపము భక్తిలోన నవ
లోకన జేసియు శిక్ష నిచ్చితో
పాపకు నిందు స్వాస్థ్యమిడి
పాలన జేయు నృసింహ మత్ప్రభూ! ౬౪

చ॥ నిను గను కాంక్ష పద్యముల
నేర్పుమెయి న్రచియించి వాని బ
త్తిని నొక గ్రంథ రూపమున
తీరికగా లిఖియింపఁబూను నం

తన, తను జోడు, మాయమయి
తావక పాదములకా స్మరింప త
త్క్షణమ లభించె నీ మహిమ
గాంచ నశక్తుఁడ శ్రీశ! మత్ప్రభూ! ౬౫

ఉ॥ మోసము చేయు ప్రాజ్ఞులు న
మోదయినారు జగంబునందు. వి
శ్వాసము శూన్యమయ్యె. మను
జత్వము క్రుగ్గెను. ద్రోహచింత నా
వాసన పర్వె నెల్లెడల.
పాపము వర్ధిలె. నిచ్చి తెమ్మ నం
గాసులు తుప్పుచుండి రెటు
గాచెదొ నన్ను నృసింహ మత్ప్రభూ! ౬౬

శా॥ రంగత్తుంగతరంగ డోలికల తో
రంబోలలాడించు శ్రీ
గంగా గౌతమి పుణ్య తీరమున ప్ర
ఖ్యాతాంధ్ర సద్బ్రాహ్మణో
త్సంగాంగీకృత మంత్రకూటపురి వా
సంబొప్పె నాకిప్పు డ
ర్ధాంగివాసము కారణంబ సుకృతం
బబ్బెగా నృసింహ ప్రభూ! ౬౭

చ॥ గురువుల బోధ తత్త్వముల
గోప్య మెఱింగి, త్వదీయ పాదపం
కరుహము నాత్మనిల్పి, మమ
కారముడుల్ల ముముక్షుమార్గ మా
చరణమొనర్చు చిత్తము నొ
సంగుము జన్మతరింప పాపముల్
తరుగ, నిరంతరంబు సుకృ
తంబు లొనర్ప నృసింహ మత్ప్రభూ! ౬౧

మ॥ విషయాసక్తుఁడనై చరించితిని, వి
ద్వేత్వుండనైతిఁ భవ
ద్విషయాసక్తి లభించె దోషముల న
న్వేషింప కాత్మీయుగా
విషమాభ్యాసుని దిద్ది బ్రోవుము ననుఁ
బ్రీతిఁ జగద్రక్షకా!
విషయాతీత! నిరంజనాచ్యుత! పరా!
విశ్వంభరా మత్ప్రభూ! ౬౨

చ॥ గడచెను నేబదేడులు సు
ఖంబున దుఃఖము, లాభనష్టముల్
ఉడుకును జల్వయుం, గెలుపు
నోటమి, యందు సమత్వభావ మే

ర్పడదు మనస్సునందు నిఁక
రాగల కాలమునందు గల్గునా ?
తడయక కావుమా నను, ను
దంచితరీతి నృసింహ మత్ప్రభూ ! ౭౦

చ॥ కనగల కన్నుదోయి విన
గల్గదు, వీనులుచూడలేవు, చా
లన కనువైన పాద మవ
లంబన సల్పదు చేతిచెయ్దముల్,
పొనరదు చేతితోనడక
పొందదు నాలుక స్వాదువాసనల్
కనదు భవద్విలాసముల
కాముకుఁడాత్మ నృసింహ మత్ప్రభూ ! ౭౧

ఉ॥ భూసురపంశ వార్నిధిని
బుట్టి పఠింపకపోతి వేదముల్
మీసరమైన శాస్త్రములు
మేల్మి పురాణ నిరుక్త భాష్యముల్
దోసిలి నిండ నీరయిన
తోయజమిత్రున కీయనైతి నా
దోసములన్ క్షమించి కృప
తో దరిజేర్పు నృసింహ మత్ప్రభూ ! ౭౨

శా॥ పూర్ణంబయ్యది, పూర్ణమిద్ది, కలుగుం
బూర్ణంబు పూర్ణంబునన్
పూర్ణంబందున పూర్ణముఙ్గొనినచో
పూర్ణంబె శేషించు. న
న్వర్ణార్థామృత మాధురిందనిసి యె
వ్వండొందు నానందమున్
పూర్ణండాతఁ డటంచుఁ దెల్పు నిగమం
బుల్ శ్రీ నృసింహ ప్రభూ! ౭౩

ఉ॥ కర్మల నాచరించుచు జ
గంబున వర్షశతంబుమన్కి స
ద్ధర్మము, జన్మమందియు న
ధర్ముఁడు, నాత్మ విఘాతకుండు దు
ష్కర్మను దైత్యయోనిని, ప్ర
కాశమునందఁడు; కాన జ్ఞానిగా
నిర్మల చిత్త వృత్తి నిను
నిల్పెద నాత్మ నృసింహ మత్ప్రభూ! ౭౪

చ॥ కదలిక లేనిదై, మనసు
కన్నను మిన్నగ వేగవంతమై,
పదపడి యింద్రియాదులకు
పర్వున కందనిదై, యవర్ణమై,

సదనమునందు ప్రాణులను
చాలనజేయుచునద్దె. పటిష్ఠమై.
అదనున దా వెలింగెడు మ
దాత్మనొసంగెద నీకు మత్ప్రభూ! ౭౫

మ॥ కనుమా సత్యము ఖంబు మేలయిన బం
గారంపు పాత్రంబుతో
కనలానట్టులు కాంతమై వెలసె నా
కైవాయి కట్టూడ్చి త
ద్ఘన కాంతిం బ్రకటింపుమా హృదయ
కాంతిర్ద్ధిర నెంతేనియుఁ
నిను ధ్యానింతు క్షణక్షణంబు మదిలో
నిత్యాత్మ శ్రీ మత్ప్రభూ! ౭౬

ఉ॥ ఎవ్వఁడ నన్యచిత్తత త్వ
దేకమతిఁ భజియించు వానికిఁ
దివ్వలుబాపి యోగమును
క్షేమము గూర్తునటంచు పల్కవే
మవ్వపుభక్తితోడ నిను
మానసమందుఁ దలంతు నెప్పుడీ
వెవ్విధి బాధలార్చి నను
నేలెదొ యాదగిరీంద్ర మత్ప్రభూ! ౭౭

ఉ॥ సన్నని లేత తీవియకు
జన్మమునంది, మదాళిసంహతుల్
మన్నితమైన తత్తనువు
శోభ; యశంబు; నుతింప దేవతా
భ్యున్నతినంది వారి తల
భూషణమై యలరారు పూలదే
పున్నెము పున్నెమంచు తల
పోయుదు నాత్మ నృసింహ మత్ప్రభూ! ౭౭

మ॥ తమలో పుణ్యజలప్రవాహములకుం
దావిచ్చి, మౌసీంద్రబృం
దముజేరంగ నివాసమేర్పఱచి భు
క్తంబిచ్చి, దేవాళి నె
త్తమునన్నిల్పి, లతాళికౌగిళులచే
తారాపథంబంటు వృ
క్షములంగల్గి శుభంబుగూర్చు గిరివ
ర్గంబెంతు శ్రీ మత్ప్రభూ! ౭౮

మ॥ మరుమూలం జనియించి, బంధువుల సం
బంధంబుచే నుబ్బి, సా
గరపర్యంతము ప్రబ్బి, తీరముల కు
గ్రామావళిగ్రాసపుం

గోహితం దీరిచి, పుణ్యతీర్థములు నా
కొండాడగా నొప్పి, నీ
చరణద్వంద్వమునంటు హీనుల పవి
త్రాపింతు శ్రీ మత్ప్రభూ! ౮౦

ఉ॥ పండుగలాచరింతురు సు
పర్వుల పేరిట నెన్ని యెన్నియో
తిండికిగా లభించునని
తియ్యని భక్ష్యము భోజ్యచోష్యముల్
నిండుమనంబునం గొలువ
నేర్చిన నిన్ను దినంబు పండువే
దండము బత్తిపెట్ట పర
తంత్రము లాడకయున్నె మత్ప్రభూ! ౮౧

మ॥ అనపత్యుండు సపుత్రికుండగుట, రో
గార్తుండు నీరోగుడై
పునరుజ్జీవన మందగల్గుట, చెఱం
బోనాడి బందీకృతుం
డనఘుండౌట, క్షణపరిమోదము త్వదీ
యానల్ప కారుణ్య సం
జనితామోదము శాశ్వతంబు, జగదీ
శా! శ్రీ నృసింహ ప్రభూ! ౮౨

చ॥ కడుకొని తీర్థ రాజములఁ
గాఁచగలేదు, మహోఘపంకముం
దుడువగలేదు వాహినుల
తోయములందు మునింగి, భక్తితో
నెడపక దాన ధర్మముల
నీయగలేదు, తరించుటెట్టులో
ముదివడు జీవితంబునకు
ముక్తి నొసంగు నృసింహ మత్ప్రభూ! ౸౩

ఉ॥ పుట్టినదాది నిప్పటికి
పుట్టెడు దుర్వ్యసనంబులాత్మకుం
బెట్టనికోటలై నిలిచె
పెద్దలు సుద్దులుచెప్పఁబూన నూ
కొట్టుటెగాని యాచరణ
కుం దలపెట్టుట గిట్టదింత, ని
ప్పట్టున నీపదద్వయము
పట్టితి పావనుజేయు మత్ప్రభూ! ౸౪

ఉ॥ కోరికలుండరాదనుచు
కోరుట సైతము కోర్కెయంచు నే
నారయ, మోహలోభత, మ
దాత్మకనాగము మత్సరోగ్రి ఘీం

కారముచేసి క్రోధమున
కాయనగం బగలించెదుగా బ్రీతీ
కారము సేయ స్వప్నమున
గన్పడు యాదగిరీంద్ర మన్ప్రభూ! ౮౫

మ॥ దురహంకారకనామ విస్తృత మహా
త్తుంగోర్మి భంగార్భటీ
భరితాంభోనిధి నాదు మానస మదే
భంబుగ్ర కుంభీర భీ
కర దంష్ట్రాహతి జిక్కి సృక్కి కడు నా
క్రిందించుచుండెగా భవ
చ్చరణంబే శరణంబుగాఁ దలఁతు మో
క్షంబిమ్ము శ్రీ మన్ప్రభూ! ౮౬

మ॥ ధరనీశాంతము, నీరు నీకృప, బృహ
ద్భానుండు తేజంబుఁ దె
మ్మెర విష్ణుత్వము, నంబరంబవిదితో
న్మేషాన్వితాకారముగా
నిరతంబు నృతి సేయుచుండునుగదా
నేనెంతవాఁడగా భవ
చ్చరణాంభోరుహ మాశ్రయింతు జగదీ
శా! శ్రీ నృసింహా ప్రభూ! ౮౭

చ॥ తలకొని బత్తి నీ యడుగు
దమ్ముల చిత్తము హత్తజేయగా
బలమున లాగుచో మగుడ
బాఱెడు రబ్బరుముక్కపోల్కి తా
నిలువక తొంటి బంధమున
నీల్గెడు నిచ్చలు బ్రొద్దుపుచ్చుచుం
గలవరపాటు మాన్పి నను
గావుము యాదగిరీంద్ర మత్ప్రభూ! ౨౭

ఉ॥ తుమ్మెద ఝుమ్ముఝుమ్మనుచు
తోటలలోగల పూవుపూవునం
దిమ్మరి బొట్టుబొట్టుగొని
దెచ్చిన దానిని తేనెయంచు లో
కమ్మను, బిందువొందునొకొ
జ్ఞానము నే విరిదాననంచు జీ
వమ్ములలోన నాత్మయటు
వర్తిలు యాదగిరీంద్ర మత్ప్రభూ! ౨౮

మ॥ నినుపూజించు తలంపుతో జడమతి
న్నీరంబులంజొచ్చి, కా
ననముల్దిమ్మరి, కొండలెక్కి శ్రమచే
నట్టాడి, శుష్కించి కొ

న్ననలార్జింపక హాయిగా హృదయ సూ
వంబిత్తు గైకొమ్ము స
జ్జనలోకావన వంద్య యాదగిరి వా
సా! శ్రీ నృసింహ ప్రభూ! ౯౦

ఉ॥ పట్టిన కొద్దిపాటి జల
పానమొనర్చును కుండ, కుండలోఁ
బుట్టినవాఁడు సంద్రములు
పుక్కిటబట్టెను, దీనిలోన చూ
పట్టెడు తండ్రికన్న బహు
బంగులబిడ్డడె మిన్నయంచు, నే
పుట్టగనేమి సిద్ధితతిఁ
బొందని పుట్టువు శ్రీశ! మత్ప్రభూ! ౯౧

మ॥ కనుచున్నాఁడను కన్నులున్న ఫలముం
గాంక్షించి; పేర్మిమోర్వి సం
జనితోద్యానతలంబులం, గొలఁకులన్,
సౌధంబుల న్వేదులన్,
ఘనశీతానిల వీచులన్, మధురపై
కస్వానముం; గాని లో
గన హృద్ద్యోతక కౌముదిన్ దయనొసం
గన్ రాదె శ్రీ మత్ప్రభూ! ౯౨

ఉ॥ కొండతిహంబునం దెవియొ
గొప్పపనుల్ రచియింత్రు సద్యశం
బందగ, కొందఱో పరము
నందగ సత్క్రియలాచరింత్రు, నీ
యందు భరోసచేసి హప
రార్థపు కర్మములన్నిమాని నే
పొందుగ నిద్రపోయెదను
మోయుము భారము నీవె మత్ప్రభూ! ౯౩

శా॥ ఆనందంబున ప్రాణికోటి జననం
బందుం బ్రవర్థిల్లు, తా
నానందంబున గిట్టి లీనమగు నా
యానందమందెప్పు డ
య్యానందంబును బ్రహ్మమే యనుచు వే
దాంతంబు ఘోషించు బ్ర
హ్మానందంబు నెఱుంగుటెట్టులో గదా
యాదాద్రి వాసా! ప్రభూ! ౯౪

ఉ॥ ఉత్తమరీతి రాజ్యము సు
యోధనుఁడేలె, దశాస్యుఁడన్న నో
చిత్తము మిత్తిగొంగ పయి
జేర్చె, జగంబటులయ్యు వారి పే

రెత్తదు మంచిలోన కత
మేమి? మనశ్శుచిలేదు గావునం
బుత్తడిమేనుకన్న పరి
పూతమనంబది మిన్న మత్ప్రభూ! ౯౫

ఉ॥ ఎక్కడ? నేమి? యెప్పుడు? మ
ఱెందుల? కెట్టుల? నెవ్వరన్న? బ
ల్చక్కని వారులారుగురు
చాటుదు రాత్మవిచారమందు తై
తక్కలనాడు ప్రాణులకు
తాల్మిపథంబు. తథానువర్తులై
చిక్కులులేక నింగదియ
జేరుదురున్నతినంది మత్ప్రభూ! ౯౬

ఉ॥ ఎక్కడినుండి రాక? యిటు
లెక్కడికీ పయనంబు? వచ్చి నీ
విక్కడనేమి చేసితివి?
యెందుల? కెవ్వరు పంపినారు? చే
జిక్కినదేమి? యంచడుగ
చిందులు ద్రొక్కుమనంబు నెట్టు లే
ఫక్కిని శాంతిగూర్చి పరి
పాలనజేసెదో శ్రీశ! మత్ప్రభూ! ౯౭

ఉ॥ ముప్పిరికూట మీ పరికృతి
ముప్పిరినంటనివాఁడ వీవు, నే
ముప్పిరిదాసుఁడ నైతివి
ముప్పునగల్గిన ముప్పుతిప్పలుఁ
ముప్పిరి గొంటచే జడిసి
ముక్తినొసంగగ మ్రొక్కుచుంటి, నీ
గొప్పదనంబు తేటపడ
గూర్చుశుభంబు నృసింహ మత్ప్రభూ! ౯౦

చ॥ ఒకపరి సత్క్రియాచరణ
కూహజనించు, మతొక్కమారు నీ
వికటజగంబు పోకడల
వీక్షణచే వికృతింబొసంగు, నే
ర్పొక యిసుమంతలేకునికి
యొప్పిన నొప్పకయున్న కర్జమే
నకలుషరీతి సల్పుదు ద
యాంబుధి! యాదగిరీంద్ర మత్ప్రభూ! ౯౧

చ॥ సుకృతము లెన్ని చేసినను
చొప్పదకుండిన కాలమేర్పడఁ
వికృతముగాఁ దలంచు, నవి
వేకి, తలంపదె? యద్ది వానికిఁ

ప్రికృతిగుణంబు; గాన పరి
పంథియెఱుంగునె యెగ్గులగ్గు లీ
ప్రికృతివి, గాదె దుర్లభ మ
పారకృపానిధి! శ్రీశ! మత్ప్రభూ! ౧౦౦

చ॥ జగతిని నిండియున్న పలు
సంపదలందు దురాశవీడి, చ
క్కగ తొలి భాగ్యహేతువున
గల్గినవానిని నీశ్వరార్పణం
బుగ దలపోసి యాపిదప
బొందుము నీవని పల్కె వేదమ
య్యగణితసూక్తి నేమరను
యాదగిరీంద్ర నృసింహ మత్ప్రభూ! ౧౦౧

మ॥ ఇది స్వార్థోత్క యుగంబు నిందు జను
లే యేవేళ నెవ్వానినిఁ
హృదినొప్పారు మనోరథౌఘముల నీ
డేర్పఁ బలోపేతుగా
మదిలోనెంతురొ వాని నాయకునిగా
మన్నింతు రానాయకుం
డది గుర్తింపడె యెన్నుకొన్న పిదపఁ
యాదాద్రి శ్రీ మత్ప్రభూ! ౧౦౨

చ॥ పితరులసేవ మించ, గల
పెఱసుకృతం బొకఁడున్నె! జీవితం
బతుకులఁబొంత యౌట మన
సారనొనర్పఁగ నైతి; గాన శా
శ్వతముగ స్వర్గమందె కొలు
వంగల యొండువరంబు నిమ్ము, ఆ
యతకరుణానిధీ! వరద!
యాదగిరీంద్ర! నృసింహ మత్ప్రభూ! ౧౦౩

చ॥ ఎదయను హోమకుండమున
నీర్ష్యకరీషపుటింగలంబు పెం
పొదవ, నహంకృతీంధనము
నుత్సుకతాజ్యమునందు వేల్చి నే
నదరక నాత్మయజ్ఞమున
నాహుతులిచ్చెద నీదునామ మిం
పొదవగబుక్కఁగాజదివి
యొద్దికఁగొమ్ము నృసింహ మత్ప్రభూ! ౧౦౪

చ॥ మఱిమఱి పుట్టిగిట్టెడు ర
మాసహజన్మ; మృతండమానులే
వరములఁబొందినారొ భవ
బంధవిముక్తులు గాకయుండియుఁ

గురుతర కాంతిపుంజముల
గుప్పుదు రంధతమస్సు బాయగా
నరయ కొలంది యున్నె మహ
దాశ్రయకోటికి శ్రీశ! మత్ప్రభూ! ౧౦౫

ఉ॥ వాసనగల్గు పుష్పము లె
వారయినం దలలో ధరింతు రా
వాసన నిగ్గుతగ్గ పసి
బాలురుగూడ తలంప రంటగా
మాసినమాలయైన వన
మాలికి నప్రియమౌనె? శ్రీశ! గో
దాసుమనః ప్రకాశ! పర
ధామనివాస! నృసింహ మత్ప్రభూ! ౧౦౬

చ॥ అలఘు కవీంద్ర కోకిలల
కాలయమై, సుకుమార కావ్యక
న్యల నటనావిలాసముల
కాకరమై, పురుషార్థ సాధనా
ఫలముల కాలవాలమయి
ప్రాభవమందిన యోరుగల్లు మం
జులవనవాటి పూసిన ప్రసూ
సూనము నీ కృతిగొమ్మ మత్ప్రభూ! ౧౦౭

మంగళమహాశ్రీవృత్తము

శ్రీమహిత! భక్తజన – సేవితపదాంబురుహ!
చిన్మయసురూప నరసింహా!
కోమల సరోవర ని – కుంజవృత యాదగిరి
గోపుర నివాస నరసింహా!
కామితవరప్రదని – కాయ! రమణీయవర
కాయ! మహనీయ నరసింహా!
దామ్ముల హరించి, గురు – బాధ్యతవహించి, భవ
బంధముల త్రుంచు నరసింహా! ౧౦౮

—: ఓం తత్సత్ :—

